PRAJA SAKTHI
28 MAR 2020



యానాంలో ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న పెనుమాక రత్నాకర్

యానాంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్, డాక్టర్ కాన్సిరమ్ సేవసంగం వ్యవస్థాపకుడు, అధ్యక్షులైన పెనుమాక రత్నాకర్ దాతృత్వంతో యానాం నియోజకవర్గంలోని సుమారు 25 మంది యచకులకు ఉచితంగా భోజనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 4 రోజులుగా అందజేస్తున్నానన్నారు. ఏప్రిల్ 14వ తేదీన లాక్ డౌన్ పూర్తయ్యేవరకు ఉచిత భోజనం అందజేయనున్నట్లు

ENADU
28 MAR 2020

## ఒకటి నుంచి ఇళ్లకే నిత్యావసర సరకులు : మంత్రి మల్లాడి

**యానాం, న్యూస్‌టుడే:** కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ప్రజలంతా ఇళ్లకు పరిమితం కావాలని, వారికి కావాల్సిన నిత్యావసర సరకులు ఏప్రిల్ 1 నుంచి ఇళ్లకే సరఫరా చేస్తామని పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు ప్రకటించారు.

28 MAR 2020
ANDHRA PRABHA
ANDHRA PRABHA

## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : మంత్రి మల్లాడి

**యానాం, ప్రభన్యూస్ :** కరోనా నేపథ్యంలో యానాం -ఎపి సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్టులను పుదుచ్చేరి ఆరోగ్య మంత్రి మల్లాడి కృష్ణారావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్యంగా ఓల్డ్ బస్టాండ్ వద్ద, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద , భీమ్ నగర్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేసి అధికారులును వివరాలు అడిగారు . అనంతరం ఆర్ఎఒ ఛాంబర్ ఏర్పాటుచేసిన అధికారుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో కరోనా వ్యాప్తి చెందకుండా తీసుకున్న జాగ్రత్తలను కొనసాగించాలని ప్రజలు సైతం ఉదయం 6 నుంచి 9 గంటలవరకు సడలించనున్న కర్ఫ్యూ సమయాన్ని వినియోగించుకోవాలని అధికారులుకు సహకరించాలనికోరారు. నిత్యావసరాలు, కూరగాయలను ఆధికధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని లేనట్లయితే కోపరేటివ్ ద్వారా అమ్మకాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే ప్రతి రేషన్ కార్డుకు రూ. 2వేలు ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి శివరాజ్ మీనా,



పుదుచ్చేరి ప్రత్యేకాధికారి వైఎస్ రెడ్డి, ఎస్పీలు భక్తవత్సలం. నల్లం కృష్ణ రాయబాబు, జిల హెచ్ డి డి కాశీ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ గౌరీ సరోజు. సిఐ గూటం శివగణేష్ పాల్గొన్నారు.